సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చైతన్యపురి: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ వివేకానందనగర్ కాలనీకి చెందిన నిర్మలకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ. 2 లక్షల ఎల్‌ఓసీ చెక్కును గురువారం ఎమ్మెల్యే బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజలకు అధునాతన వైద్య సేవలు పొందేందుకు సీఎం సహాయనిధి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసగౌడ్, సింగిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, ప్రతీక్ పాల్గొన్నారు.

ఫార్మాసిస్టులకు బీమా కల్పించాలి

మన్సూరాబాద్: ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. పెండెం కృష్ణకుమార్ స్వతంత్రంగా మెడికల్ షాపులను నిర్వహిస్తున్న మహిళా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్టులను గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా లాంటి కష్టకాలంలోనూ ఫార్మాసిస్టులు విధులు నిర్వహించారని, వారి సేవలు వెలకట్టలేనివన్నారు. ప్రజలకు సేవలు అందించడంలో డాక్టర్లు ముందుండగా ఫార్మాసిస్టులు సహకారం అందించారని తెలిపారు. కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్‌కు ప్రభుత్వం బీమా కల్పించాలని కోరారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి


స్వచ్ఛత ర్యాలీ నిర్వహిస్తున్న జీఎస్‌ఐ ఉద్యోగులు

మన్సూరాబాద్: జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్‌ఐ)లో గురువారం 'ఏక్‌దిన్ ఏక్‌గంట ఏక్‌సాత్' స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీఎస్‌ఐ ఏడీజీ బసబ్ ముఖోపాధ్యాయ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ర్యాలీని నిర్వహించారు.

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు షురూ


అమ్మవారి పూజలో కమిటీ సభ్యులు

మలక్‌పేట: మూసారంబాగ్ డివిజన్ శాలివాహననగర్ యూపీహెచ్‌పీ సమీపంలోని రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మశ్రీ సుబ్రహ్మణ్యాచార్యుల ఆధ్వర్యంలో గురువారం సుప్రభాత సేవ, వేదపారాయణం, గోపూజ కలశతీర్థం, యాగశాల ప్రవేశం, గణపతిపూజ, అంకురార్పణ, సర్వదేవతా మండపారాధనలు, అగ్ని ప్రతిష్ఠ, అర్చనలు నిర్వహించారు. సభ్యులు కౌశిక శ్రీనివాసరావు, బోనగిర చంద్రశేఖర్, నర్సింహాచారి, రాజ్‌కుమార్, జంగయ్యగౌడ్, మురళీధర్, యాదయ్యయాదవ్, శంకర్ సింగ్, పృథ్వీసింగ్, గోవింద్ సింగ్, రూప్‌సింగ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

స్వచ్ఛ రిక్షాల అందజేత



చైతన్యపురి: ఇళ్లలో పోగయ్యే చెత్తను ఇష్టానుసారంగా పారబోయకుండా స్వచ్ఛ రిక్షా కార్మికులకు ఇవ్వాలని చైతన్యపురి కార్పొరేటర్ నర్సింహగుప్తా సూచించారు. చెత్త తొలగింపులో ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అదనంగా చెత్త రిక్షాలను మంజూరు చేయించి గురువారం అందజేశామన్నారు.

ఆహ్వానం



చంపాపేట: ఉప్పల్ భగాయత్‌లోని విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనంలో ఈ నెల 28న నిర్వహించే శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞమహోత్సవానికి రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని గురువారం విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ కమిటీ వైస్ చైర్మన్ సుంకోజు కృష్ణమాచారి ఆధ్వర్యంలో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వరాచారి, రమేష్‌చారి, సువర్ణచారి, రామాచారి, వేణుగోపాల్, శ్రీనివాసచారి, బ్రహ్మచారి, ఆంజనేయులు పాల్గొన్నారు.

పండక్కి ఊరెళ్తే పోలీసులకు చెప్పండి!

- ఇంట్లో ఆభరణాలు, నగదు పెట్టొద్దు
- సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
- ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి



చైతన్యపురి: పండగలకు ఊర్లో వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి తెలిపారు. సొంత గ్రామాలకు వెళ్లేవారు తమ ఇళ్లలో విలువైన బంగారు ఆభరణాలు, నగదు పెట్టరాదని ఊర్లో వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి ఇంట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు పక్కింటి వారికి చెప్పివెళ్లాలన్నారు. కాలనీలలో అనుమానితులు ఎవరైనా సంచరిస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దొంగతనాలు, ఇతర సమస్యలు తలెత్తితే ఆయా ప్రాంతాలను పర్యవేక్షిస్తున్న పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.

స్టేషన్ హౌజ్ ఆఫీసర్ (ఇన్‌స్పెక్టర్)
సైదిరెడ్డి, - 8712662307
యాదగిరి, డీఐ- 8712662336

సెక్టార్-1
గంగాధర్, సబ్ ఇన్‌స్పెక్టర్-8712662337
కాలనీలు.. గడ్డిఅన్నారం, మధురాపురి, లలితానగర్, శాంతినగర్, గౌతంనగర్, న్యూగడ్డిఅన్నారం, పీఅండ్‌టీ కాలనీ, కృష్ణానగర్, శ్రీనగర్ కాలనీ, ప్రగతినగర్, మైత్రిపురం.

సెక్టార్-2, పార్ట్-1
ఎస్.మౌనిక, సబ్ ఇన్‌స్పెక్టర్- 8712553713
కాలనీలు.. కమలానగర్, శారదనగర్, కృష్ణవేణినగర్, నేతాజీనగర్, సరస్వతినగర్, సిండికేట్‌బ్యాంక్ కాలనీ, కోదండరాంనగర్

సెక్టార్-2 పార్ట్-2
జి.శిరీష, సబ్ ఇన్‌స్పెక్టర్- 8712553723
కాలనీలు.. హుడాకాలని, మాతాలక్ష్మినగర్, అంబేద్కర్ నగర్, పోచమ్మబాగ్, త్యాగరాయనగర్, వెంకటేశ్వరకాలని (ఎమ్మార్వో కార్యాలయం నుంచ/ ఓల్డ్ పోస్టాఫీస్ వరకు).

సెక్టార్-3
మహేందర్, సబ్ ఇన్‌స్పెక్టర్- 8712662341
కాలనీలు.. హుడాకాలనీ, ఎంబిజీ క్వార్టర్స్ నియర్ వీఎంహోం, వెంటేశ్వరకాలని, డాక్టర్స్ కాలనీ, క్రాంతినగర్, వీఎంహోం, వికాస్‌నగర్, నర్సింహపురి కాలనీ, భగత్‌సింగ్‌నగర్, పోలీస్ క్వార్టర్స్, జింకలబావి కాలనీ, శంకర్‌నగర్, శ్రీనివాసకానీ.

సెక్టార్-4
లక్ష్మణ్, సబ్ ఇన్‌స్పెక్టర్- 8712662340
కాలనీలు.. శంకేశ్వరబజార్ నుంచి సాయిఫంక్షన్ హాల్ వరకు (ఎల్‌బీనగర్ పీఎస్ బోర్డర్ వరకు రైట్‌సైడ్ ప్రాంతం, లింగోజిగూడ, బృందావన్ కాలనీ, శివపురి కాలనీ, సరూర్‌నగర్ ట్యాంక్, జనప్రియ, కామేశ్వరరావు కాలనీ, నరసింహనగర్ కాలనీ, సాయినగర్, భాగ్యనగర్, జానకిఎన్‌క్లేవ్, ఆంప్రో కాలని, గ్రీన్‌పార్కు కాలని, శ్రీనివాసనగర్, తపోవన్ కాలని, అధికారినగర్, ధర్మపురి కాలని, సాయిరాంనగర్, మణిపూరి కాలని

పెట్రో మొబైల్-1
షిఫ్ట్-ఏ, ఎమ్.బుచ్చయ్య (కానిస్టేబుల్)
8712535096
షిఫ్ట్-బి, టి.రాజేందర్ (కానిస్టేబుల్)
8712535278
షిఫ్ట్-సీ, ఎస్.మల్లేష్ (కానిస్టేబుల్)
8712534702

పెట్రో మొబైల్-2
షిఫ్ట్-ఏ, మాలోత్ శ్రీకాంత్ (కానిస్టేబుల్)
8712537152
షిఫ్ట్-బి, సామ శేఖర్ (కానిస్టేబుల్)
8712537184
షిఫ్ట్-సి, సీహెచ్ గోవింద్ (కానిస్టేబుల్)
8712579742

సెక్టార్-5
మారయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్- 8712662338
కాలనీలు.... పద్మానగర్‌కాలని, ఉదయ్‌నగర్, లక్ష్మినగర్, పవన్‌పురికాలని, మల్‌రెడ్డి రంగారెడ్డినగర్, క్రాంతినగర్, చంపాపేట, సాయిరాంనగర్, కటికోనికుంట, నాగార్జున కాలని, ప్రెస్ కాలని, ఆర్‌టీసీ కాలని, సామసరస్వతినగర్, శిఖర ఎన్‌క్లేవ్, వైశాలినగర్, విష్ణుపురి కాలని, న్యూమారుతీ నగర్, మాధవనగర్, కర్మన్‌ఘాట్, శుభోదయ కాలని, బంగారు ఎన్‌క్లేవ్, జ్యోతినగర్, డిఫెన్స్ కాలని, మైత్రిపురం, కర్మన్‌ఘాట్ ఓల్డ్ విలేజ్, శ్రీనిధి కాలని, నిర్మల్‌నగర్, దుర్గానగర్.

పండిట్ దీన్‌దయాళ్‌కు ఘన నివాళి


చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్

నాగోలు: పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా నాగోలు డివిజన్ బండ్లగూడ ఫతుల్లాగూడ ప్రభుత్వ పాఠశాలలో బూత్ 103 అధ్యక్షులు విగ్నేష్ ఆధ్వర్యంలో అమ్మ పేరు మీద చెట్టు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, బీజేపీ పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, డివిజన్ అధ్యక్షులు పంగా శ్రీకాంత్, సిద్దాల ఐలయ్య, సంజీవరెడ్డి, కాలం శెట్టిలయ, నూకల పద్మరెడ్డి, పంగా శ్యామ్‌కుమార్ పాల్గొని చెట్లు నాటారు.

- బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ ప్రధాన కార్యదర్శి బోల్గం యాశ్పాల్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం కొత్తపేట మోహన్‌నగర్‌లో పండిట్ దీన్ దయాళ్ జయంతి సందర్భంగా అమ్మ పేరుపై చెట్టు నాటారు. అనంతరం ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌కుమార్, తరుణ్, సంప్రీతి, విష్ణు పాల్గొన్నారు.
- పండిట్ దీన్ దయాళ్ జయంతి సందర్భంగా బీజేపీ కొత్తపేట డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ పవన్‌కుమార్ పాల్గొని మొక్కలు పంపిణీ చేశారు.
- పండిట్ దీన్ దయాళ్ జయంతి సందర్భంగా చంపాపేట్ డివిజన్ మారుతినగర్ కాలనీలోని వివేకానంద పార్క్‌లో బీజేపీ చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో దీన్ దయాళ్ చిత్రపటానికి నివాళి అర్పించారు.


మొక్కలు నాటుతున్న అరుణసురేందర్ యాదవ్, సామ రంగారెడ్డి

కృష్ణతులసినగర్ కమ్యూనిటీహాల్లో..

మలక్‌పేట: పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని మూసారంబాగ్ బీజేపీ కార్పొరేటర్ బొక్కా భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని కృష్ణతులసినగర్ కమ్యూనిటీహాల్లో గురువారం నిర్వహించిన దీన్‌దయాళ్ జయంతిలో ఆమె పార్టీ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, సందడి సురేందర్‌రెడ్డి, దేవేందర్, సురేందర్, కొప్పుల దినేష్, భరత్, రంజిత్, వరప్రసాద్ పాల్గొన్నారు.

చైతన్యపురి: చైతన్యపురి డివిజన్ బీజేపి అధ్యక్షుడు నవీన్‌యాదవ్ ఆధ్వర్యంలో గురువారం పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడకలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ పండిట్ దీన్ దయాల్ చిత్రపటానికి నివాళులర్పించారు.

తిరుగులేని సంస్థగా భారతి సిమెంట్


బీమా బాండ్లను అందజేస్తున్న మహమ్మద్ సాహెర్

హస్తినాపురం: సిమెంట్ వ్యాపారంలో తిరుగులేని సంస్థగా భారతి సిమెంట్ అని సంస్థ టెక్నికల్ ఇంజినీర్ మహమ్మద్ సాహెర్ తెలిపారు. హస్తినాపురంలోని శ్రీవిష్ణు సిమెంట్ ట్రేడర్స్‌లో గురువారం తాపీమేస్త్రీల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్‌లో లభించే ఇతర సిమెంట్‌తో పోలిస్తే భారతి అల్ట్రాఫాస్ట్‌తో నిర్మాణ ప్రక్రియ చాలా వేగవంతంగా పూర్తవుతుందన్నారు. అల్ట్రాఫాస్ట్‌తో స్లాబులు, పిల్లర్లు, బ్రిడ్జిలు, రహదారులకు సరైన ఎంపికన్నారు. అనంతరం తాపీ మేస్త్రీలకు రూ. లక్ష బీమా బాండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ రాంరెడ్డి, 50మంది తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు.

ఆలయాల ఆధునీకరణకు ప్రాధాన్యం


అభివృద్ధి పనులు ప్రారంభించిన శ్వేతామధుకర్‌రెడ్డి

సైదాబాద్: ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఐఎస్‌సదన్‌లోని సాయినగర్ కాలనీ నల్ల పోచమ్మ దేవాలయంలో పలు అభివృద్ధి పనులను కార్పొరేటర్ ప్రారంభించి మాట్లాడారు. సాయినగర్ కాలనీవాసుల వినతి మేరకు నల్లపోచమ్మ దేవాలయంలో రూ. 4.91 లక్షలతో షెడ్ రూఫ్, ఎస్ఎస్ ఫ్లోరింగ్ పనులు ప్రారంభించామని ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జంగం మధుకర్‌రెడ్డి, ప్రకాష్, సాయి, సుధాకర్, సందీప్, జమున, కేశవ్, రాహుల్, రాజీ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు


ధ్వజారోహణలో పాల్గొన్న భక్తులు

వనస్థలిపురం: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని శ్రీ పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలను ఘనంగా కొనసాగుతున్నాయి. గురువారం సువర్ణ పుష్పార్చన, ప్రాబోధిక ఆరగింపు, యాగశాలలో మూర్తి కుంభావాహన, చతుస్థానార్చన, గరుధాది వాసం, అగ్నిప్రతిష్ఠ, గరుధ హోమం, ధ్వజారోహణ, శ్రీవారి కల్యాణం, అన్నప్రసాద వితరణ, తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, గణపతి, జగదీశ్‌కుమార్, పాపారావు, సత్తయ్య, శ్రీధర్, శ్యామల, రామలక్ష్మి, సాంబశివరావు, సునీల్‌కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు, రమేష్‌బాబు, అశోక్ కుమార్, జయసూర్య, అనూప్‌కుమార్ పాల్గొన్నారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.23, వంకాయ రూ.23, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.35, కాకరకాయ రూ.32, బీరకాయ రూ.38, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.19, క్యారెట్ రూ.40, దొండ రూ.35, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.22, గోకరకాయ రూ.45, దోసకాయ రూ.18, సొరకాయ రూ.13, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.45, చామగడ్డ రూ.23, మునగ రూ.105, కందగడ్డ రూ.45, బీట్‌రూట్ రూ.33, కీర రూ.23, బీన్స్ రూ.45, క్యాప్సికమ్ రూ.50. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నాగోలు: ఉరేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకంది. పోలీసుల వివరాల ప్రకారం.. మాన్సురాబాద్‌లోని డబుల్ బెడ్రూమ్‌లో నివాసముండే కోన్గి ప్రశాంత్‌కుమార్(28) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారం రోజుల క్రితం భార్య పుట్టింటికి వెళ్లింది. గత కొన్ని రోజులుగా ప్రశాంత్‌కుమార్ ఓ అమ్మాయితో మాట్లాడుతున్నాడు. ఈ విషయం ఇంట్లో తెలియడంతో మందలించారు. గురువారం ప్రశాంత్‌కుమార్ స్నేహితుడు శాంతికిరణ్ ఫోన్ చేయగా ఎత్తలేదు. ఇంటికి వచ్చి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

కాలనీకి ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు

మహేశ్వరం: ప్రగతి నగర్ కాలనీకి ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు అయిన సందర్భంగా ఏఈ చక్రపాణిని గురువారం ఆ కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. చాలా కాలంగా విద్యుత్ సమస్యతో ఇబ్బంది పడుతూ.. సమస్యను పరిష్కరించాలని ఏఈ దృష్టికి తేగా.. కొత్తగా ట్రాన్స్‌ఫారం మంజూరు అయిందని కాలనీవాసులు పేర్కొన్నారు.

సేంద్రియ సాగు ఆరోగ్యానికి మేలు


సేంద్రియ సాగును పరిశీలిస్తున్న నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: సేంద్రియ సాగు ఆరోగ్యానికి మేలని, కాలనీలో సేంద్రియ సాగు చేయడం అభినందనీయమని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. డివిజన్ పరిధి హిమపురి కాలనీ ఫేజ్-2లో ఖాళీ స్థలంలో మాద జానయ్య సుమారు 20 రకాల సేంద్రియ కూరగాయలను సాగు చేయటాన్ని గురువారం కార్పొరేటర్ పరిశీలించారు. రసాయనాలు లేకుండా సహజ పద్ధతుల్లో సాగుచేస్తూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఇలాంటి ప్రయత్నాలు సమాజానికి స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గఫార్, రవికుమార్, రామచంద్రయ్య వెంకట్‌రెడ్డి, జయరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్యూటీషియన్ కోర్సులతో యువతకు ఉపాధి


స్టూడియో ప్రారంభోత్సవంలో మేకప్ ఆర్టిస్టులు

మలక్‌పేట: బ్యూటీషియన్ కోర్సులతో యువతకు సినీ, మేకప్ రంగాలలో ఉపాధి లభిస్తుందని కుబ్రా మక్దూమ్ మేకప్ అండ్ అకాడమీ స్టూడియో వ్యవస్థాపకురాలు కుబ్రా మక్దూమ్ అన్నారు. మూసారంబాగ్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన స్టూడియోను మేకప్ ఆర్టిస్టులు, తల్లిదండ్రులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లగ్జరీ, లర్నింగ్ అనే ద్వంద విధానంతో నైపుణ్యం కలిగిన మేకప్ ఆర్టిస్టులను నగరంలో స్టూడియో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేటి యువత అందం, ఫ్యాషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నందున ఈ రంగానికి డిమాండ్ పెరుగుతోందన్నారు. త్వరలో ఈ స్టూడియో ప్రొఫెషనల్ ఎక్సలెన్స్ సెంటర్‌గా కానుందన్నారు.

మహిళలు ఆరోగ్యంగా ఉండాలి


వైద్యులతో మాట్లాడుతున్న పవన్‌కుమార్

నాగోలు: మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం బలపడుతుందని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అన్నారు. కొత్తపేట డివిజన్‌లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్(యూసీహెచ్‌సీ)లో గురువారం నిర్వహించిన ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని వైద్యులతో మాట్లాడారు. 15- 49 సంవత్సరాల వయస్సున్న మహిళలకు రక్తపోటు, మధుమేహం, అనీమియా, క్యాన్సర్ స్క్రీనింగ్, థైరాయిడ్, మూత్ర సంబంధిత సమస్యలు తదితర ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరమైన మందులు, సూచనలు అందజేశామని వైద్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకోటి ప్రదీప్ కుమార్, గట్టు మహేష్ కుమార్, తోట మహేందర్ యాదవ్, శరణ్ పాల్గొన్నారు.

అమ్మవారి రూపం.. మహిమాన్వితం

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. వివిధ ప్రాంతాల్లోని మండపాలు, దేవాలయాలల్లో ప్రతిష్టించిన అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


నాగోలు శ్రీసాయినగర్‌కాలనీలోని దుర్గాదేవి దేవాలయంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు


శ్రీ కాత్యాయిని దేవి అలంకరణలో జయదుర్గా మాత


మన్సూరాబాద్ పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు


అమ్మవారి పూజల్లో పాల్గొన్న కోట్ల శ్రీనివాస్, సుభాష్‌చందర్జీ


హయత్‌నగర్ బృందావన్‌కాలనీలోని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన జక్కిడి రఘువీర్‌రెడ్డి


గీతామూర్తికి ప్రత్యంగిరా అమ్మవారి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం


వీరభద్రనగర్‌లోని దుర్గామాత వద్ద




మాతామైదాన్‌లో పల్లకీపై ఊరేగిన అమ్మవారు


పల్టాన్ హరిహరక్షేత్రంలో అమ్మవారికి కుంకుమార్చన చేస్తున్న భక్తులు


అలాకాపురి శ్రీ శృంగేరి శంకర మఠంలో స్వరార్చన నిర్వహిస్తున్న దృశ్యం


అన్నప్రసాదం చేస్తున్న ప్రవీణ్‌యాదవ్